

పాలకొల్లులో భారీ వర్షం

ప్రజాశక్తి - పాలకొల్లు


నీటమునిగిన హైస్కూల్ మైదానం

పాలకొల్లులో శుక్రవారం తెల్లవారుజాము నుంచి 4 గంటల పాటు భారీ వర్షం దంచి కొట్టింది. దీంతో రోడ్లు, డ్రెయిన్లు ఏకమై పట్టణం మురుగుమయమైంది. పట్టణంలోని దాదాపు అన్ని రహదారుల్లో ఇదే పరిస్థితి కనిపించింది. ఉరుములు, మెరుపులతో భారీ వర్షం పడడంతో విద్యుత్‌ను నిలిపివేశారు. దీంతో పలు గృహాల్లో మహిళల పాట్లు వర్ణణాతీతంగా ఉన్నాయి. శ్రీదేవి నవరాత్రులు శనివారంతో ముగియనుండగా ఈరోజు శుక్రవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శనం చేసుకుంటారు. అయితే భారీ వర్షంతో ఉదయం గుళ్లలో భక్తులు అంతంత మాత్రంగానే ఉన్నారు. అయితే సాయంత్రం మాత్రం రద్దీగా మారాయి.

'తీరం'పై కన్ను..!

ఉప్పు భూముల స్వాధీనానికి ప్రభుత్వం కుట్ర

పశ్చిమ తీర ప్రాంతంలో దాదాపు రెండు వేల ఎకరాలు

ఉప్పు, ఆక్వా సాగు చేసుకుంటున్న రైతులు

ప్రభుత్వ నిర్ణయంతో సర్వత్రా ఆందోళన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి


ఉప్పు మడులు (ఫైల్‌ఫొటో)

సముద్ర తీరంలోని ఉప్పు భూములపై ప్రభుత్వ కన్ను పడింది. ఈ భూములను స్వాధీనం చేసుకుని కార్పొరేట్లకు అప్పగించేందుకు సిద్ధమైంది. అందుకు అనుగుణంగా కేంద్రం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో తీర ప్రాంతంలో ఉప్పు, ఆక్వా సాగు చేసుకుంటున్న పేద రైతులు తమ భూములు కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. ప్రభుత్వ నిర్ణయంపై తీర ప్రాంత గ్రామాల ప్రజల్లో తీవ్ర అలజడి నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం, మొగల్తూరు మండలాల్లో 19 కిలోమీటర్ల మేర తీరప్రాంతం విస్తరించి ఉంది. జిల్లాలోని తీర ప్రాంతంలో దాదాపు రెండు వేల ఎకరాల భూములున్నాయి. గతంలో ఈ భూముల్లో రైతులు ఉప్పు సాగు చేసేవారు. డిసెంబర్‌లో మడులు కట్టగా, జనవరి నుంచి ఉప్పు సాగు ప్రారంభమయ్యేది. వర్షాలు కురిసే వరకూ ఈ సాగు సాగేది. ప్రభుత్వం నుంచి సరైన ఆదరణ లేకపోవడం, ఉప్పునకు సరైన ధర లేకపోవడం వంటి కారణాలతో రైతులు ఉప్పుసాగు నుంచి తప్పుకున్న పరిస్థితి ఉంది. ప్రస్తుతం నరసాపురం మండలంలోని పెదమైనవానిలంక, వేములదీవి, తూర్పుతాళ్లులో మాత్రమే దాదాపు 400 ఎకరాల్లో ఉప్పుపంట సాగవుతోంది. ఇతర గ్రామాల్లో ఉప్పు భూములను చెరువులుగా మార్చుకుని రైతులు ఆక్వాసాగు చేసుకుంటున్నారు. వేములదీవి గ్రామంలోని 500 ఎకరాల తీర ప్రాంత భూములను ఆక్వా చెరువులుగా మార్చి ప్రభుత్వమే రైతులకు హెక్టారు చొప్పున పట్టాలు సైతం ఇచ్చింది. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం, ఆ తర్వాత 2019-24 మధ్య కొనసాగిన వైసిపి ప్రభుత్వం నరసాపురం మండలం బియ్యపుతిప్పలో ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తామని పెద్దఎత్తున హడావుడి చేశాయి. గత వైసిపి ప్రభుత్వం ఫిషింగ్ హార్బర్‌కు శంకుస్థాపన సైతం చేసింది. మాటల్లో తప్ప చేతల్లో ఒక్క అడుగూ ముందుకు పడని పరిస్థితి. ఫిషింగ్ హార్బర్ నిర్మాణం జరిగితే ఆప్రాంతం అభివృద్ధి చెందడంతోపాటు, మత్స్యకారులకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఇప్పుడు తీరప్రాంతంలోని ఉప్పు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కార్పొరేటర్లకు కట్టబెట్టేందుకు చూడటం అత్యంత దారుణంగా చెప్పొచ్చు. ప్రభుత్వ నిర్ణయంతో ఉప్పు భూములను సాగు చేసుకుంటున్న పేదరైతులు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది.


పర్యావరణానికి పెనుముప్పు

ఇప్పటికే కాలుష్యం కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న జిల్లా ప్రజలకు ప్రభుత్వ నిర్ణయం పెనుశాపంగా మారే ప్రమాదం ఏర్పడింది. జిల్లాలో పెద్దఎత్తున పరిశ్రమల కాలుష్యం పంట కాలువల్లో కలిసి తాగేందుకు గుక్కెడు నీరు లేకుండాపోయింది. కాలుష్యంతో కిడ్నీ, కేన్సర్ వంటి రోగాలు జనాన్ని పట్టిపీడిస్తున్నాయి. తీర ప్రాంత భూములను సైతం కార్పొరేటర్లకు అప్పగిస్తే పర్యావరణానికి తీవ్ర విఘాతం ఏర్పడనుంది. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు చిత్తడి నేలలు ఏవిధంగా మేలు చేస్తాయో.. తీర ప్రాంత నేలలు సైతం పర్యావరణాన్ని కాపాడుతాయి. చిత్తడి నేలల రక్షణకు ప్రత్యేక చట్టాలను ఏర్పాటు చేసుకుని కాపాడుకుంటున్నాం. తీర ప్రాంత నేలలను మాత్రం ఇష్టానుసారంగా కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలు జరుగుతున్నాయి. పరావ్యరణానికి కంచుకవచంలా ఉంటున్న తీర ప్రాంత భూములను కార్పొరేట్లకు కట్టబెట్టి నాశనం చేయాలని చూస్తున్న ప్రభుత్వ తీరు సర్వత్రా ఆందోళన రేకెత్తిస్తోంది. తీర ప్రాంతాన్ని పూర్తిగా కార్పొరేట్లకు అప్పగించాలని జరుగుతున్న కుట్రపై జనాల్లో పెద్దఎత్తున చర్చ సాగుతోంది. అంతేకాకుండా పేదరైతులు పెద్దసంఖ్యలో రోడ్డున పడే పరిస్థితి ఏర్పడనుంది. ప్రభుత్వ కుట్రను గ్రహించి తీరప్రాంత భూములను కాపాడుకునేందుకు ప్రజలు ఏవిధంగా స్పందిస్తారో వేచిచూడాలి.

జిల్లావాసులకు దసరా శుభాకాంక్షలు

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం




విజయ దశమి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ చదలవాడ నాగరాణి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విజయ దశమి పండుగ ప్రజలు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగల్లో ఒకటని పేర్కొన్నారు. చెడుపై మంచి విజయానికి సూచికగా ప్రజలంతా ఆనందోత్సాహాలతో దసరా పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఆడపిల్లల భద్రత అందరి బాధ్యత

కలెక్టర్ సి.నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నాగరాణి

బాలికలకు అన్నివిధాలా అండగా నిలవడంతోపాటు, వారికి మంచి భవిష్యత్తును కల్పించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా వాల్‌పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలకు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా భరోసాని వ్వాలని పిలుపునిచ్చారు. బాలల హక్కులు, బాలికల సంరక్షణ సామాజిక బాధ్యత అని అన్నారు. వారిపై దాడుల నివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలికల సాధికారత కోసం అత్యంత శక్తివంతమైన సాధనాల్లో విద్య ఒకటని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుని ఆరోగ్యవంతమైన జీవితాలను గడుపుతారన్నారు. చదువు వల్ల వివాహాన్ని ఆలస్యం చేసే అవకాశం ఉందని, తక్కువ పిల్లలను కలిగి ఉంటారని, ఇది పేదరికం చక్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి సహాయ పడుతుందని అన్నారు. బాలికలకు రక్షణ కల్పించడంతోపాటు వారికి చక్కని చదువు, ఆరోగ్యం అందించాలని, వారి సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, ఐసిడిఎస్ పీడీ పి.సుజాతారాణి, జిల్లా చైల్డ్ సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, నోడల్ అధికారి పి.విజయలక్ష్మి, పిఐఐసి పి.మమతశ్రీ, సోషల్ వర్కర్ పి.జేమ్స్, ఆర్‌డబ్ల్యూ ఎస్ అధికారి పి.వెంకటేష్, డిసి క్రాఫ్ ఎన్‌జిఒ సిహెచ్.జాన్సన్‌కెనడి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయంలో జిల్లా మేటి

విరాళాలు అందించడంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం

ప్రజాశక్తి - భీమవరం


సిఎంకు చెక్‌ను అందజేస్తున్న కలెక్టర్, జెసి

విజయవాడ వరద బాధితుల సహాయ సహకారాల్లో పశ్చిమ గోదావరి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. వరద సంభవించినప్పటి నుంచి ముఖ్యమంత్రి ఆదేశాలతో కలెక్టర్ నాగరాణి ప్రజలను వరద సహాయంపై ప్రేరణ కలిగించి లక్షలాది రూపాయల విలువ కలిగిన ఆహార పదార్థాలను విజయవాడ వరద బాధితులకు ప్రత్యేక వాహనాలు ద్వారా తరలించేందుకు శ్రమించారు. ఎప్పటికప్పుడు ఆహార పదార్థాల తయారీలో నాణ్యత, ప్యాకింగ్, రవాణా తదితర విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి సమీక్షించారు. పరిస్థితులు చక్కబడిన కొన్ని రోజుల తర్వాత వరద బాధితులకు నిత్యవసరాలు, దుస్తులు, తదితర అవసరాలకు ఆర్థిక ప్రయోజనం అందజేస్తే బాగుంటుందని ఆలోచన చేసి, జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను ప్రోత్సహించి, ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1.17 కోట్లు జమ అయ్యేలా సేకరించారు. ఆహార పదార్థాలు, ఆర్థిక సహాయం అందించడంలో పశ్చిమగోదావరి జిల్లా ప్రజలు చూపిన ఆదరణ ఎన్నటికీ మరువలేనిది. పశ్చిమగోదావరి జిల్లాకే తలమానికంగా ఉన్న భీమవరం బివి రాజు విద్యాసంస్థలు అత్యధికంగా రూ.25 లక్షలు, పెద్ద ఎత్తున ఆహార పదార్థాలను అందజేయడం జరిగింది. జిల్లాలో సేకరించిన మొత్తం రూ.కోటి 17 లక్షల పదివేల 351 ముఖ్యమంత్రి సహాయ నిధికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ముఖ్యమంత్రికి ఈనెల 11న అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

మద్యం షాపులకు ముగిసిన దరఖాస్తుల గడువు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10,701 దరఖాస్తులు

ఏలూరు అర్బన్ : నూతన మద్యం షాపులకు చివరి రోజైన శుక్రవారం సాయంత్రం 6:50 నిమిషాలకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 10,701 దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారంతో దరఖాస్తులకు గడువు ముగిసిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఒక్కరోజే సుమారు రెండు వేల దరఖాస్తులు వచ్చాయి. ఏలూరు జిల్లాకు మొత్తం 5,339 దరఖాస్తులు రాగా పశ్చిమగోదావరి జిల్లాకు 5,362 వచ్చాయి. ఏలూరు జిల్లాలో గురువారం సాయంత్రానికి 4,275 దరఖాస్తులు రాగా శుక్రవారం ఒక్కరోజు 1,064 వచ్చాయి. ఇక ఏలూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మొత్తం 709 దరఖాస్తులు వచ్చాయి. గురువారం సాయంత్రానికి 343 దరఖాస్తులు రాగా శుక్రవారం ఒక్కరోజు 366 వచ్చాయి. శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు ఆఫ్‌లైన్ దరఖాస్తులు పూర్తికాగా ఆన్‌లైన్ దరఖాస్తులు కొనసాగుతున్నాయి. అర్ధరాత్రి వరకు ఈ ప్రక్రియ కొనసాగే అవకాశం ఉంది. దీంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. దరఖాస్తుల ప్రక్రియ ముగియడంతో 12, 13 తేదీల్లో పరిశీలించి 14వ తేదీన షాపుల కేటాయింపునకు వచ్చిన దరఖాస్తులను డ్రా తీయనున్నారు. డ్రా లో షాపు వచ్చిన వారి వద్ద నుంచి అదేరోజు షాపు లైసెన్స్ ఫీజు కట్టించుకుని లైసెన్స్ మంజూరు చేయనున్నారు. 16వ తేదీ నుంచి లైసెన్స్ పొందిన అభ్యర్థులు ఆయా దుకాణాల్లో మద్యం అమ్ముకోవచ్చు. డ్రా ప్రక్రియ కోసం పశ్చిమగోదావరి జిల్లాలో పెదఅమిరంలోని నిర్మలాదేవి కళ్యాణ మండపంలో ఏర్పాట్లు చేశారు.

పూల ధరలకు రెక్కలు..

పండుగ వేళ సామాన్యులకు అందుబాటులో లేని పూలు


పాలకొల్లు పూల మార్కెట్..

పాలకొల్లు : దేవీ శరన్నవరాత్రి ఉత్సవములు, వివాహ శుభకార్యాల సందర్భంగా మార్కెట్లో పూల ధరలకు రెక్కలు వచ్చాయి. 10 రోజుల ముందు ఉన్న ధరల కన్నా దాదాపు మూడురెట్లకు పైగా ధరలు పెరిగాయి. దీంతో సామాన్య గృహాల్లో పూలు దొరకని పరిస్థితి నెలకొంది. సాధారణంగా పూలు బెంగళూరు నుంచి ఎక్కువగా వస్తాయి. తరువాత తూర్పుగోదావరి జిల్లాలోని కడియం నుంచి ఎక్కువగా వస్తాయి. అయితే పూల ధరలు ఆయా మార్కెట్లో ఎక్కువగా ఉండటంతో పాలకొల్లు వంటి చోట్ల అమ్మకందార్లు గగ్గోలు పెడుతున్నారు. సాధారణంగా పూల ధరలు కడియంలో తక్కువగా ఉంటాయని కొందరు నేరుగా వెళ్లి కొనుగోలు చేస్తారు. దీంతో పాలకొల్లులో అమ్మకాలు తక్కువగా ఉంటున్నాయని పూల వ్యాపారి షేక్ మహబూబ్ చెబుతున్నారు. మహిళలు ఎక్కువ మంది ఇష్టపడే కనకాంబరాలు మూర రూ.125కు పైగా ఉంది. 10 రోజుల క్రితం కిలో రూ.600 ఉండగా ప్రస్తుతం కిలో రూ.1500కుపైగా ఉంది. మాలలకు ఎక్కువగా వాడే జాజిపూలు కిలో రూ.1600 ఉంది. చిట్టి గులాబి కిలో రూ.500, బంతిపూలు కిలో రూ.150, చేమంతి కిలో రూ.400 ఉన్నాయి. దేవీ నవరాత్రులు అయిన వెంటనే అయ్యప్ప మాలధారుల వ్రతాలు ప్రారంభం అవుతాయి. శీతాకాలంలో పూల ఉత్పత్తి ఎక్కువగా ఉంటాయి. అయితే ఇంకా ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో పూల ఉత్పత్తి పెరగక ధరలు పెరుగుతున్నాయి.

ప్రత్యామ్నాయం చూపాకే ఇళ్ల ఖాళీ

బోదెగట్టు వాసులకు ఉండి ఎంఎల్‌ఎ హామీ

ప్రజాశక్తి - ఆకివీడు


బోదెగట్టు వాసులతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ

పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చిన తర్వాతే బోదెగట్టుపై ప్రస్తుతం ఉన్న ఇళ్లను ఖాళీ చేయిస్తామని ఉండి ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు హామీ ఇచ్చారు. శుక్రవారం స్థానిక 12వ వార్డు కార్మికనగర్ వాసులు తమకు ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్లు ఖాళీ చేయించొద్దని కోరుతూ పెదఅమిరంలోని ఉండి ఎంఎల్‌ఎ రఘురామకృష్ణంరాజు కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కె.తవిటినాయుడు, పెంకి అప్పారావు, బివి.వర్మ మాట్లాడుతూ బాధితుల సమస్యలను ఎంఎల్‌ఎకు వివరించారు. గత 50 సంవత్సరాలకుపైగా అక్కడే నివశిస్తున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ సబ్సిడీ మంజూరు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఎంఎల్‌ఎ కనుమూరి రఘురామకృష్ణంరాజు బాధితులతో మాట్లాడుతూ పేద ప్రజలకు ఎటువంటి నష్టం, కష్టం తీసుకురాబోమని హామీ ఇచ్చారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన తర్వాతే అభివృద్ధి కార్యకలాపాలకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్మిక నగర్‌లో అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చి సమస్య పరిష్కరిస్తామన్నారు. పట్టణ అభివృద్ధికి చేపట్టిన చర్యలను ప్రజలు అర్థం చేసుకుని సహకరించాలన్నారు. కార్యక్రమంలో బాధితులు అంబటి ఏసు, బర్రె దుర్గారావు, తిరుమల పెంటయ్య, సామోరు, అప్పలనాయుడు, కె.సుజాత, ఎన్.ధనలక్ష్మి, పి.సావిత్రి, పి.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు

దెయ్యాలతిప్ప రోడ్డును మెరుగుపర్చండి

గోతుల్లో వల వేసి సిపిఎం ఆధ్వర్యాన నిరసన

ప్రజాశక్తి - భీమవరంటౌన్


గోతిలో వలవేసి నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

దెయ్యాలతిప్ప నుంచి భీమవరం వెళ్లే ఆర్‌అండ్‌బి రోడ్డుకు తక్షణం మరమ్మతులు నిర్వహించాలని సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. భీమవరం నుండి లోసరి వెళ్లే రోడ్డు పెద్దపెద్ద గోతులతో నిండి వర్షం వచ్చినప్పుడల్లా చెరువులను తలపిస్తుండటంతో సిపిఎం నేతలు శుక్రవారం గోతుల్లో వల వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం మారినప్పటికీ స్థానిక ఎంఎల్‌ఎగాని, అధికారులుగాని రహదారిని మెరుగుపరచలేదని, తక్షణమే రహదారిని మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వాటాల పెద్దిరాజు, బొమ్మిడి నాగరాజు, వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

14న మద్యం దుకాణాలకు డ్రా

పెదఅమిరం నిర్మలాదేవి కళ్యాణ మండపంలో ఏర్పాట్లు

కలెక్టర్ సి.నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

నూతన మద్యం పాలసీలో భాగంగా మద్యం దుకాణాల కేటాయింపునకు లాటరీ నిర్వహణకు అన్ని ఏర్పాట్లూ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మద్యం దుకాణాల డ్రా ప్రక్రియపై ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి మాట్లాడారు. 14న పెదఅమిరం నిర్మలాదేవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల డ్రా ప్రక్రియకు అన్ని ఏర్పాట్లనూ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటుతోపాటు ట్రాఫిక్ నియంత్రణకు, పార్కింగ్‌కు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తుగా జనరేటర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖాధికారులను ఆదేశించారు. డ్రా జరిగే ప్రాంతంలో పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలను, తాగునీటి ఏర్పాట్లకు ఆదేశించారు. నగదు లెక్కించడానికి అవసరమైన లెక్కింపు మిషన్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సూచించారు. 12, 13 తేదీల్లో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, 14వ తేదీ మద్యం షాపుల కేటాయింపునకు లాటరీ తీస్తామని తెలిపారు. 16వ తేదీ నుండి ప్రయివేటు మద్యం దుకాణాలు అందుబాటులోకి వస్తాయన్నారు. జిల్లాలోని 175 మద్యం దుకాణాలకు శుక్రవారం సాయంత్రం నాటికి సుమారు 4,400 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. మద్యం షాపుల దరఖాస్తుకు ఆన్‌లైన్‌తో సహా అన్ని విధానాల్లో 11వ తేదీ రాత్రి ఏడు గంటల్లోపు దరఖాస్తుల స్వీకరణ గడువు ముగుస్తుందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, జిల్లా ఎక్సైజ్ అధికారి డాక్టర్ ఆర్ఎస్. కుమారేశ్వరన్, డిపో మేనేజర్ రంగారెడ్డి, సహాయ ఎక్సైజ్ అధికారి ప్రసాద్‌రెడ్డి, డిఎస్‌పి ఆర్‌జి.జయ సూర్య, జిల్లా గణాంక శాఖాధికారి ఎ.గణేష్, జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ ప్రసాద్, ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

దసరా.. సరదా @ నూజివీడు

మైసూర్ తరహాలో నూజివీడులో దసరా వేడుకలు

ప్రజాశక్తి - ఏలూరు, నూజివీడు

'దసరా వచ్చిందయ్యా.. సరదా తెచ్చిందయ్యా.. దశమి వచ్చిందయ్యా... దశనే మార్చిందయ్యా..' అంటూ సాగే ఈ పాట బాలకృష్ణ నటించిన లారీ డ్రైవర్ సినిమాలోనిది. దసరా ప్రాముఖ్యతను తెలియజేస్తూ సాగిన ఈ పాట ఆద్యంతం పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఏ పండుగ సందర్భంలో ఆ పండుగకు సంబంధించిన పాటలను పాడుకోవడం పల్లెసీమల్లో ప్రతిచోటా తారసపడేదే.. మిగతా పండుగల సంగతెలా ఉన్నా దసరా పండుగంటే ఓ ఉత్సాహం.. మరోరకమైన సరదా. ఇక దసరా పండుగలో దర్శనమిచ్చే కళారూపాలు ఆద్యంతం ఆకట్టుకుంటాయి. 'అయ్యవారికి చాలు ఐదు వలహాలు...పిల్లలకు చాలు పప్పుబెల్లాలు' అంటూ సాగే పిల్లల సరదాలు దసరా వేడుకల్లో ముచ్చటగొల్పుతాయి. ఏటేటా దసరా ఉత్సవాల్లో సరికొత్తగా సాగుతుండటం, పండుగ చేసుకోవటం తెలుగువారికి తెలిసిందే.. రాష్ట్రంలో విజయవాడతోపాటు నూజివీడులో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. దసరా నిజంగా అందరికీ సరదా పంచే పండుగే. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతిరూపంగా ఈ పండుగను దేశవ్యాప్తంగా ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. మనదేశంలో మైసూర్ తర్వాత అంతటి ప్రాముఖ్యతతో జరుపుకునేది ఏలూరు జిల్లా నూజివీడులోనే. అందుకే నూజివీడును ఆంధ్రా మైసూరు, సెకండ్ మైసూరుగా పిలుస్తుంటారు. ప్రపంచంలో ఏ ప్రాంతంలో ఉన్నా దసరా పండుగకు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ తమ సొంత ప్రాంతమైన నూజివీడు వచ్చి దసరా ఉత్సవాలను వీక్షించటం ఇక్కడి ప్రజలకు ఆనవాయితీ. ఇంకో మరో ముఖ్యమైన విషయమేమిటంటే కులం, మతం, ప్రాంతం అంటూ ఎలాంటి బేధాలు లేకుండా అందరూ ఐక్యంగా జరుపుకునే పండుగ ఇది. అన్ని పనుల్లో సమైక్యతా భావన అడుగడుగునా తొణికి సలాడుతుంటుంది.


దసరా సంబరాల్లో కళారూపాలు


బుట్టబొమ్మలు

పండుగ ఏదైనా ఐకమత్యంతోనే..

సంక్రాంతి, దసరా, దీపావళి, రంజాన్, క్రిస్మస్ ఇలా పండుగ ఏదైనా నూజివీడు ప్రాంతంలో ఎలాంటి బేషజాలు లేకుండా అందరూ ఐక్యంగా జరుపుకుంటూ వస్తుండటం ఆనవాయితీగా వస్తోంది. పరస్పర సహకారంతో ఈ పండుగల్లో పాల్గొనటం ద్వారా మతసామరస్యం ఇక్కడి వెల్లివిరుస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. దసరా ఉత్సవాల నిర్వహణలోనూ, కమిటీల్లోనూ, దుకాణాల ఏర్పాటు, కళారూపాల ప్రదర్శనలు ఇలా ఏ కార్యక్రమం తలపెట్టినా కుల, మతాలకు అతీతంగా అందరూ పాల్గొనడం ఇక్కడి చైతన్యానికి ప్రతిరూపం. నూజివీడు పట్టణంలోని రామాయమ్మారావుపేట వినాయకచవితి వేడుకల్లోనూ మత సామరస్యం వెల్లివిరిసింది. స్థానికంగా ఉన్న ముస్లిం యువకుడు హుస్సేన్ చవితి వేడుకల్లో గణేష్ లడ్డూ ప్రసాదాన్ని రూ.8111కు దక్కించుకున్నాడు. సంప్రదాయబద్ధంగా తలకు కండువా చుట్టుకుని వేలంపాటలో లడ్డూప్రసాదాన్ని దక్కించుకుని ఊరేగింపుగా తన ఇంటికి తీసుకెళ్లారు.

అంబరాన్నంటే సంబరాలు

ప్రపంచంలో కర్నాటక రాష్ట్రంలోని మైసూరులో దసరా ఉత్సవాలు ఎంతో పేరొందాయి. ఆంధ్రా మైసూరుగా నూజివీడు పేరుగాంచింది. దాదాపు 116 సంవత్సరాలపాటు క్రమం తప్పకుండా నిర్విరామంగా ఈ ఉత్సవాలను ఇక్కడి జమీందారులు నిర్వహిస్తూ వస్తున్నారు. 1952 నుంచి ఇప్పటి వరకూ కొనసాగుతూ 72వ వార్షికోత్సవాన్ని ఈ ఏడాది నిర్వహిస్తున్నారు. మైసూరులో వడయార్ రాజా వంశీయులు మాదిరిగానే ఉయ్యూరు రాజా వారు జమ్మి కొట్టి అమ్మవారికి పూజ చేయడం, గౌరవ సూచకంగా తుపాకీ పేల్చి దసరా ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా ప్రారంభిస్తారు. కుల, మత, ప్రాంతం వంటి ఎలాంటి బేధాలు లేకుండా ప్రజానీకం ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. ప్రస్తుతం దసరా సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. ఈ ఉత్సవాలను తిలకించేందుకు ఉమ్మడి కృష్ణా నుంచే కాకుండా ఉభయగోదావరి, తెలంగాణా నుంచి కూడా వేలాదిగా తరలొస్తున్నారు.

ఎటుచూసినా రాచరికపు ఆనవాళ్లే

గతంలో ఏడు సంస్థానాలకు రాజధానిగా భాసిల్లిన నూజివీడు రాచరికపు కోటలకు నిలయంగా ఉండేది. తమ కోటలను శత్రువుల బారి నుంచి రక్షించుకునేందుకు గుర్రాలు, కుక్కల గేట్లను సైతం నిర్మించారు. నేటికీ ఆ గేట్లు అలాగే ఉన్నాయి. కీర్తిశేషులు డాక్టర్ ఎంఆర్.అప్పారావు తండ్రి రాజా మేకా వెంకటాద్రి అప్పారావు (ఉయ్యూరు ఎస్టేట్) నాయకత్వంలో దసరా ఉత్సవాలను రంగరంగ వైభవంగా నిర్వహించడం ప్రారంభించారు. దాదాపు ఐదు దశాబ్దాలకుపైగా ఆయన నేతృత్వంలో ఈ ఉత్సవాలు సాగాయి.

ఏటా జాతీయస్థాయి కబడ్డీ పోటీలు

నూజివీడు స్పోర్టింగ్ క్లబ్ ద్వారా అఖిల భారత చెడుగుడు పోటీలు దసరా ఉత్సవాల సందర్భంగా ఏటేటా నిర్వహిస్తుండటం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ ఏడాది 72వ వార్షిక అఖిల భారత చెడుగుడు పోటీలు పురుషులు, మహిళల ఆహ్వాన కబడ్డీ పోటీలు జరగనున్నాయి. పోటీల అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానం జరుగుతుంది.

సరదాగా దసరా ఉత్సవాలు

కొలుసు పార్థసారథి, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి

నూజివీడులో జరిగే దసరా ఉత్సవాలకు ఎంతో పేరుంది. నేను ఎంఎల్‌ఎగా ప్రాతినిధ్యం వహించే నియోజక వర్గంలో ఈ ఉత్సవాలు జరుగుతుండటం ఎంతో ముదావహం. ఈ ఉత్సవాల్లో సాంస్కృతిక వైభవం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. మతసామరస్యం అడుగడుగునా తొణికిసలాడుతుంది. ఊర్లకు ఊర్లే ఇక్కడికి తరలొస్తుంటాయి. వందలాది కళారూపాల ప్రదర్శన దసరాలో బాగా ఆకట్టుకుంటుంది. దసరా ఉత్సవాలు విజయవంతం కావాలని కోరుకుంటున్నా.

మైసూర్ తరహాలో దసరా ఉత్సవాలు

పి.సత్యనారాయణ, దసరా ఉత్సవాల నిర్వహణా కమిటీ కార్యదర్శి

విద్యుద్దీపాల ధగధగలతో పట్టణ నడిబడ్డున జమీందారులు ప్రతిష్టించిన శ్రీ కోట మహిసాసురమర్ధని అమ్మవారి ఆలయం దసరా ఉత్సవాలకు కేంద్రంగా కొనసాగుతోంది. మైసూరు తరహాలో ఇక్కడ దసరా ఉత్సవాలు నిర్వహిస్తారని పూర్వీకుల నుంచి ప్రతీతి. దసరా ఉత్సవాల పది రోజులూ పట్టణంలో జమీందారుల పాలనకు ప్రతీకగా ఉన్న కుక్కలగేటు, గుర్రంగేట్లను విద్యుద్దీపాలతో అలంకరిస్తారు.

200 ఏళ్ల చరిత్ర

రామిశెట్టి మురళీకృష్ణకుమార్, నూజివీడు స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షులు

200 ఏళ్ల క్రితం ఉయ్యూరు రాజా నూజివీడులో దసరా ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. గుర్రాల గేటు వద్ద ఉన్న ఆయుధగారంలోని ఆయుధాలకు ఎస్టేట్‌లోని జమ్మిచెట్టు వద్ద పూజ చేసి దసరా ఉత్సవాన్ని ప్రారంభించే ఆనవాయితీ నేటికీ కొనసాగుతోంది. ఉయ్యూరు రాజా హయాంలో 14 ఎస్టేట్లకు చెందిన ఏనుగుల అంబారీ, ఒంటెలు, గుర్రపు స్వారీలతో పెద్ద ఊరేగింపు జరిగేది. కోలాటాలు, కత్తిసాము, గారడీలు, మేజువాణిలతో సంబరాలు సాగేవి. వెంకట్రాది అప్పారావు మైసూరులో ఉత్సవాలను తిలకించి అక్కడి మాదిరిగానే బుట్టబమ్మలను తయారు చేయించి నూజివీడులో జరిగే ఉత్సవాల్లో ప్రదర్శింపజేసేవారు. నేటికీ ఈ సంప్రదాయం కొనసాగుతోంది.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - నరసాపురం

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గంలో ఓట్ల నమోదుకు నవంబర్ 6వ తేదీ వరకు అవకాశం ఉన్నట్లు తహశీల్దార్, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి రాజరాజేశ్వరి తెలిపారు. 1-11-24 నాటికి మూడు సంవత్సరాల డిగ్రీ పూర్తయిన పట్టబద్రుల ఫారం 18లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. డిగ్రీ ఎక్కడ పూర్తి చేసినప్పటికీ సాధారణ నివాసం ఉండే ప్రాంతంలోనే ఓటు నమోదు చేసుకోవాలని, ఓటర్ లిస్ట్‌లో పూర్వమే నమోదు చేసుకున్నప్పటికీ, మరలా నమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను తహశీల్దార్, ఎంపిడిఒ, మున్సిపల్, ఎంఇఒ కార్యాలయాల్లో అందజేయాలన్నారు. ఆన్‌లైన్‌లో కూడా ఓటు నమోదు చేసుకోవచ్చని రాజరాజేశ్వరి తెలిపారు.

నిత్యావసర సరుకులను సద్వినియోగం చేసుకోవాలి

రైతుబజార్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎంఎల్ఎ పితాని

ఆచంట : బహిరంగ మార్కెట్లో రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు కళ్లెం వేసేందుకు, రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారులకు సరసమైన ధరలకు అందించేందుకు రైతు బజార్ కేంద్రాలను ప్రారంభించిందని ఆచంట నియోజకవర్గ ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆచంట కొత్తూరు సెంటర్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రైతుబజార్ కేంద్రాన్ని ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుబజార్ కేంద్రంలో అమ్మకాలను ప్రారంభించి వినియోగదారులకు సబ్సిడీపై టమాటాలు, ఉల్లిపాయలు, మంచినూనెలను పితాని అందజేశారు. తహశీల్దార్ ఎం.సోమేశ్వరరావు, ఎంపిడిఒ శ్రీధర్ శ్రీకర్, ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, బీద మీరయ్య, బీవి నరసింహారావు, జవ్వాది బాలాజీ శ్రీనివాస్, కేతా మురళీ, గొడవర్తి శ్రీరాములు, సీతారాం, మానేపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

పాలకొల్లు : ప్రజలకు కావలసిన నిత్యావసర వస్తువులను ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తోందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మాజీ ఎంఎల్సి అంగర రామ్మోహన్ కోరారు. శుక్రవారం స్థానిక అడబాల థియేటర్ వద్ద సివిల్ సప్లయ్ దుకాణాన్ని ఆయన ప్రారంభించారు. పాలకొల్లు పట్టణంలో పౌరసరఫరా, మార్కెటింగ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిత్యావసర కౌంటర్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం సామాన్య ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో పనిచేస్తోందని చెప్పారు. నరసాపురం ఆర్డిఒ దాసిరాజు మాట్లాడుతూ ఈ దుకాణంని నిర్వహించడం వల్ల బహిరంగ మార్కెట్లో రేట్లు పెరగకపోగా తగ్గుతాయని చెప్పారు. టమోటో బహిరంగ మార్కెట్లో రూ.100 ఉండగా దుకాణాలు ప్రారంభించాక రూ.80కు తగ్గిందని చెప్పారు. అందుకే ప్రభుత్వం కూడా ధరను రూ.40కు తగ్గించిందన్నారు. ఈ దుకాణంలో టమాటాలు కిలో రూ.40, కర్నూలు ఉల్లిపాయలు కిలో రూ.32, మహారాష్ట్ర ఉల్లిపాయలు కిలో రూ.47కు అమ్ముతున్నారన్నారు. పామాయిల్ 850 గ్రాముల పాకెట్టు రూ.119, సన్ ఫ్లవర్ ఆయిల్ పాకెట్ (910 గ్రాములు) రూ.127కు సబ్సిడీపై అమ్ముతారని పాలకొల్లు తహశీల్దార్ యడ్ల దుర్గా కిషోర్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు కర్నేడు గౌరు నాయుడు, జివి, కోడి విజయ భాస్కర్, బిజెపి నేతలు జక్కంపూడి కుమార్, జనసేన నేతలు బోనం చినబాబు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును నిర్మించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్

ఆచంట : ఆచంటలో డంపింగ్ యార్డ్ లేకపోవడం వల్ల నక్కల తూడేరు కాలువలు, స్మశాన వాటిక వద్ద చెత్తను డంపింగ్ చేస్తున్నారని, దీంతో దుర్గంధం వెదజల్లి పాదాచారులు, వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆచంట ఒకటవ శాఖా మహాసభ తలుపురి బుల్లబ్బాయ్ అధ్యక్షతన బాలవాసిపాలెం కడలి మసేన్ రావు ఇంటివద్ద నిర్వహించారు. ముందుగా సిపిఎం జెండాను సీనియర్ నాయకులు కడలి మసేన్ రావు ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన శాఖ మహాసభలో సిపిఎం సీనియర్ నాయకులు కుసుమే జయరాజ్ను శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో రహదారుల అధ్వాన్నంగా ఉన్నాయని, బాలవారి పాలెం, రావిగుంట రహదారి పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ ఈ మహాసభలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బండి రంగారావు, ఉన్నమట్ల పద్మారావు, ఉన్నమట్ల దుర్గాప్రసాద్, బొబ్బ సత్యనారాయణ, బొక్క సూర్యనారాయణ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పెనుమంట్ర : స్థానిక రామయ్య అమ్మణ్ణరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి 1982-83 బ్యాచ్కి చెందిన పూర్వ విద్యార్థులు విజయదశమి వేడుకల సందర్భంగా పాఠశాల ఆవరణలో అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పాఠశాలలో వారు పదవతరగతి చదివి 40 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నామని వారు తెలిపారు. ఈ బ్యాచ్ 2019 నాటికి 35 ఏళ్ల పూర్తయిన సందర్భంలో ఆ ఏడాది జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అపూర్వసమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నామని, మరల ఆ అవకాశం ఇలా వచ్చిందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెనుమంట్రకు చెందిన తేతలి గుర్విరెడ్డి, ఎర్రా రాఘ గోపాల్, తేతలి వేణుగోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు 71 మంది పూర్వ విద్యార్థుల హాజరై గత అనుభవాలను, అనుబంధాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. ముందుగా వేదికపై ఇటీవల మృతిచెందిన ముగ్గురు ఉపాధ్యాయులు, 14 మంది పూర్వ విద్యార్థుల చిత్రపటాలకు పూలు వేసి శ్రద్ధాంజలి ఘటిస్తు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని వ్యక్తం చేశారు.

రహదారికి ఇరువైపులా మట్టి తొలగింపు

ఆచంట : దళితపేటలో సమస్యపై అధికారులు స్పందించి డ్రెయినేజీ, రహదారికి ఇరువైపులా ఉన్న మట్టిని యంత్రాల ద్వారా తొలగించడం పట్ల మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు సరెళ్ల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల క్రితం కందరవల్లి పెద్ద పేటలో దళితుల సమస్యపై మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నల్లి రాజేష్ పర్యటించి డ్రెయినేజీ మట్టిని తొలగించాలని ప్రతిరామభంగా కోరడంతో పాటు అధికారులతో మాట్లాడారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పంచాయతీ, ఆర్ అండ్ బి, రెవెన్యూ పోలీస్ సిబ్బంది స్పందించి రహదారికి ఇరువైపులా ఉన్న మట్టిని యంత్రాల ద్వారా తొలగించి, డ్రెయినేజీ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా మండల మాల మహానాడు అధ్యక్షులు రావి నాగరాజు, ఐత్తుల రాముడు, రావి వెంకటేశ్వరరావు, రావి ఈశ్వర్, పంతగాని నాగేశ్వరరావు, రావి వెంకటేష్, పంతగాని శాంతి హర్షం వ్యక్తం చేశారు.

శ్మశానవాటిక ఆక్రమణ

జెసిబి సాయంతో తొలగించిన గ్రామస్తులు

నరసాపురం : యర్రంశెట్టిపాలెం గ్రామం మూడు ఎకరాల విస్తీర్ణంలోని శ్మశానవాటిక అంతా దొంకలు, తుప్పలు పెరిగిపోయి ఆక్రమణకు గురైంది. దీంతో దహన సంస్కారాలు నిర్వహించేందుకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం శ్మశాన వాటికలో నిలబడేందుకు వీలు లేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచి యర్రంశెట్టి నాగమున్యమాంబ ఆధ్వర్యంలో శ్మశానవాటికలో ఆక్రమణలు, దొంకలు, తుప్పలను ప్రొక్లెయిన్తో తొలగించే పనులను గురువారం నుంచి చేపట్టారు. గత పెద్దేళ్ల వైసిపి పాలనలో గ్రామాభివృద్ధికి ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదని, చిన్నపని చేసేందుకు కూడా సర్పంచులకు అవకాశం లేకుండా చేశారని గ్రామ సర్పంచి యర్రంశెట్టి నాగమున్యమాంబ ఈ సందర్భంగా అన్నారు. గ్రామాల అభివృద్ధికి టిడిపి కూటమి ఆధ్వర్యంలో పరిపాలక, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్కళ్యాణ్ గతంలో ఎన్నడూలేని విధంగా ఇస్తున్న ప్రోత్సాహం, సహకారం, అందిస్తున్న స్ఫూర్తితో ఈ పనులు చేపట్టామన్నారు. జాతీయ ఉపాధి హామీ చట్టం, 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. ఈనెల 14వ తేదీ నుంచి 20 వరకు గ్రామాల్లో నిర్వహించనున్న పల్లె పండుగ పేరుతో చేపట్టనున్న అభివృద్ధి పనులతో గ్రామాల రూపు రేఖలు మారనున్నాయని ఆమె పేర్కొన్నారు. శ్మశాన వాటిక ప్రక్షాళన పనులను గ్రామ సర్పంచి యర్రంశెట్టి నాగ ముత్యమాంబ, బాబులు, ఉపసర్పంచి తెలగారెడ్డి శ్రీదేవి వాసు పర్యవేక్షించారు.

ఆలయాలు కిటకిట

పెనుగొండ : విజయదశమి ప్రత్యేక పూజల్లో భాగంగా ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ కుటుంబ సభ్యులతో నాగేశ్వరి మహర్షి మధ్యని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఇఒ పెద్దింట్ల ప్రత్యేక ఏర్పాట్లు చేసి కుటుంబ సభ్యులకు కొత్త బట్టలు అందించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సర్పంచి రాజ్యం సోనీ శాస్త్రి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కాళ్ల : కోమటిగుంట గ్రామంలో దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో రాయలయం కమిటీ ఆధ్వర్యాన సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. జంగారెడ్డిగూడెం చెందిన ఏడిద నాగ కిషోర్-కళ్యాణి దంపతులచే శ్రీమహిషాసురమర్దిని దేవి స్వరూపసహస్ర నామ 108 కలశములతో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచి యలమంచిలి రామాంజనేయులు, విజయలక్ష్మి దంపతుల ఆర్థిక సహకారంతో అన్న సమారాధన నిర్వహించారు. మూలా నక్షత్రం, పరమ పవిత్రమైన రోజు కావడంతో 65కేజీల లడ్డును దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. యాదగిరి రాజు, చిన్న నాగ గొల్లయ్య ఆర్థిక సహకారంతో అమ్మవారి తెప్పోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు యలమంచిలి వెంకటరమణ, యలమంచిలి రామాంజనేయులు, ఆలయ కమిటీ సభ్యులు గురం వెంకట సత్యనారాయణ, పులుమకంటి ఏసురాజు, మంతెన నాగ ఆంజనేయులు, యలమంచిలి బాబ్జి, కాపుశెట్టి సత్యనారాయణ, యలమంచిలి గణపతి పాల్గొన్నారు.

'రాయితీ ధరకే కూరగాయలందించాలి'

పాలకోడేరు : మండల కేంద్రంలో సబ్సిడీ ధరకే కూరగాయలు అందించాలని సిపిఎం మండల కార్యదర్శి శేషపు అశ్వయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం వేండ్ర గ్రామంలో సిపిఎం శాఖా మహాసభ ఆ పార్టీ నాయకులు వైఎస్ఎన్.మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. తొలుత సీనియర్ నేత తాడి రామారావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అశ్వయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం వేండ్ర గ్రామ సిపిఎం శాఖ నూతన కార్యదర్శిగా తాడి రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాయకులు కడలి అప్పారావు పాల్గొన్నారు.

పరిస్థితి విషమించి బాలిక మృతి

మొగల్తూరు : ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన బాలిక మృతదేహానికి శుక్రవారం హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రిలో శవపంచనామా చేశారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గ్రామానికి చెందిన బాలిక ఈనెల 5న అదృశ్యమైంది. బాలిక, ఆ బాలికను అపహరించిన యువకుడు గుంటూరు జిల్లా ఏకలవ్య రెండురోజుల కిందట హైదరాబాద్లో విషపుగుళికలు తిని ఆత్మహత్యాయత్నం చేశారు. దీంతో ఆ ప్రాంతవాసులు వారిరువురిని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు. బాలిక అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. సమాచారం అందుకున్న ఎస్ఐ జి.వాసు హైదరాబాద్కు బయలుదేరి వెళ్లారు. అక్కడ శవపంచనామా పూర్తయిన అనంతరం బాలిక మృతదేహాన్ని స్వగ్రామం తీసుకువస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి బాలికను అపహరించిన యువకుడు గుంటూరు ఏకలవ్య, దీనికి సహకరించిన యువకుడి తల్లి కనకలక్ష్మి, అన్న నాగదుర్గాప్రసాద్లపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

బాలికలు పరిశుభ్రతను పాటించాలి

సిడిపిఒ కృష్ణకుమారి

ప్రజాశక్తి - ఆచంట

బాలికలు పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక రుగ్మతలు దరికి చేరవని పెనుమంట్ర సిడిపిఒ కృష్ణకుమారి అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కొడమంచిలి సెక్టార్ ఆధ్వర్యాన ఆచంట వేమవరంలో మనమవనం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కృష్ణకుమారి మాట్లాడుతూ పురుషులతో పాటు మహిళలు కూడా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని, వీరిని ఆదర్శంగా తీసుకొని మంచి భవిష్యత్తు కోసం ఒక ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆమె సూచించారు. ఇప్పటి నుంచి బాలికలు మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆమె తెలిపారు. విద్యతోపాటు ఆరోగ్యంగా ఉండేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సూర్యకుమారి, అంగన్వాడీ టీచర్లు మైలే విజయలక్ష్మి, కె.నాగలక్ష్మి, సత్యవతి, పి.ఇ.కుమారి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

కుటుంబ వ్యవస్థపై అవగాహన అవసరం

మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నస్సేటి పుష్పరాజ్

ఆచంట : ప్రతి కుటుంబం ఐక్యత కలిగి ఉండేటే ఆప్యాయతలతో పాటు పెద్దవారిని ఏ రకంగా గౌరవించాలో అవగాహన కలిగి ఉంటారని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నస్సేటి పుష్పరాజ్ అన్నారు. ఆచంట వేమవరం గ్రామంలో 'ఐక్యత కలిగిన కుటుంబ సభ్యులు' కార్యక్రమం ద్వారా నాలుగు తరాల కుటుంబాలను ఒకే చోటుకు చేర్చి వారి అనుభూతులను, సంతోషాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు నస్సేటి పుష్పరాజ్ మాట్లాడుతూ ఇప్పటి రోజుల్లో చదువుకుంటున్నారు తప్ప కుటుంబంలో ఆప్యాయతలను కరువవుతున్నాయని, తల్లిదండ్రులను బరువు అనుకుని వృద్ధాశ్రమంలో చేర్చడం చాలా దారుణమని వాపోయారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరూ మన తల్లిదండ్రులను ఎలా చూస్తామో, మన పిల్లలు కూడా రానున్న రోజుల్లో అలానే చూస్తారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను, కుటుంబాలను బాధ్యతగా చూసుకుంటూ సమాజంలో ప్రతి ఒక్కరికీ సహాయపడేలా ఆలోచన చేయాలని సూచించారు. మత్తే బాబ్జి, నేతల సాల్మన్ రాజు, ఈదా కస్తూరి, భావన సూర్య కళ, గుండె రవికుమార్, యాదాల కిరణ్ కుమార్, జల్లి రాంప్రసాద్, కోలాటి శివ, రత్నకుమారి లక్ష్మిబాయి, శిరీష, రమేష్, క్రిష్ రాంబాబు, ఏసుపాదం, మూర్తి, విజయరాజు, యూత్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ భీమవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No.1110/2023 in O.S.No.354/2023

పిటీషనరు / వాది:
మణియంగత్ మురళీ కృష్ణ

రెస్పాండెంట్లు / ప్రతివాదులు:
ఏడిద నాగేశ్వరరావు and 2 Others

రెస్పాండెంట్లు / ప్రతివాదుల అడ్రసులు:
1) ఏడిద నాగేశ్వరరావు, తండ్రి: తెలియదు, వయస్సు 60 సం॥లు, R/o. డో.నెం.19-12-11(6), బండి వారి వీధి, భీమవరం-1, పంగోజిల్లా, BJCJC.
2) ఏడిద శ్రీనివాస్ కుమార్, తండ్రి: నాగేశ్వరరావు, వయస్సు 44 సం॥లు, R/o. డో.నెం.19-12-11(6), బండి వారి వీధి, భీమవరం-1, పంగోజిల్లా, BJCJC.
3) బందారు సత్యవతి, భర్త: సుబ్బారావు, తండ్రి: ఏడిద నాగేశ్వరరావు, వయస్సు 42 సం॥లు, R/o. డో.నెం.19-12-11(6), బండి వారి వీధి, భీమవరం-1, పంగోజిల్లా, BJCJC.

పై నెంబరు ఐ.ఏ.నెం.1110/2023 సంబంధించి అనేక పర్యాయములు రిజిష్టరు పోస్టు ద్వారాను మరియు శ్రీ కోర్టు వారి ద్వారాను 1 టు 3 రెస్పాండెంట్లు / ప్రతివాదులకు జారీలో నోటీసులు మరియు సమ్మన్సులు నోటీసులు పంపించినప్పటికిని సదరు 1 టు 3 రెస్పాండెంట్లు నోటీసులను తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా avoid చేయుచున్నారు. కావున సదరు 1 టు 3 రెస్పాండెంట్లు **ది.01-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు కావలెను.** లేని ఎడల సదరు 1 టు 3 రెస్పాండెంట్లు పరోక్షముగ సదరు పై నెంబరు ఐ.ఏ.నెం.1110/2023 తీర్మానించబడును.

మట్టా రామకృష్ణ
భీమవరం, అడ్వకేట్, భీమవరం.
ది.10-10-24. సెల్: 9391171127

మహారాజశ్రీ భీమవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.354/2023

వాది: మణియంగత్ మురళీ కృష్ణ

ప్రతివాదులు:
ఏడిద నాగేశ్వరరావు and 2 Others

ప్రతివాదుల అడ్రసులు:
1) ఏడిద నాగేశ్వరరావు, తండ్రి: తెలియదు, వయస్సు 60 సం॥లు, R/o. డో.నెం.19-12-11(6), బండి వారి వీధి, భీమవరం-1, పంగోజిల్లా, BJCJC.
2) ఏడిద శ్రీనివాస్ కుమార్, తండ్రి: నాగేశ్వరరావు, వయస్సు 44 సం॥లు, R/o. డో.నెం.19-12-11(6), బండి వారి వీధి, భీమవరం-1, పంగోజిల్లా, BJCJC.
3) బందారు సత్యవతి, భర్త: సుబ్బారావు, తండ్రి: ఏడిద నాగేశ్వరరావు, వయస్సు 42 సం॥లు, R/o. డో.నెం.19-12-11(6), బండి వారి వీధి, భీమవరం-1, పంగోజిల్లా, BJCJC.

పై నెంబరు దావాకు సంబంధించి 1 టు 3 ప్రతివాదులకు అనేక పర్యాయములు రిజిష్టరు పోస్టు ద్వారాను మరియు శ్రీ కోర్టు వారి ద్వారాను దావా సమన్సు పంపించినప్పటికిని సదరు 1 టు 3 ప్రతివాదుల దావా సమన్సు తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా avoid చేయుచున్నారు. కావున సదరు 1 టు 3 ప్రతివాదులు **ది.01-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు కావలెను.** లేని ఎడల సదరు 1 టు 3 ప్రతివాదులు పరోక్షముగ సదరు పై నెంబరు దావా తీర్మానించబడును.

మట్టా రామకృష్ణ
భీమవరం, అడ్వకేట్, భీమవరం.
ది.10-10-24. సెల్: 9391171127

మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No. 6/2023 in OS. No. 108/2017

Between:
DHR. Gorre Lakshmi Narasimha Rao
Vs
JDRS. 1. Manda Koteswara Rao
2. Manda Padmavathi

E.P. షెడ్యూలు
West Godavari District, Narasapuram Sub Registry, Narasapuram Mandal, Lakshmaneswaram Village.
An extent of 242 sq. yards of site or 202 sq. meteny of Site out of Ac. 0-10 Cents of Land along with asbestos tiled house therein bearing Do.No. 3-73 etc..., situated in R.S No. 87/12, within the following boundaries.
East : Land of Manda Narasimha Rao,
South : House and Site of Manda satyanarayana etc.,
West : Land of Ambati Veera Raghavulu,
North : Site belongs to Chaganti Venkata kumari.
with all easementary rights.

పై ఆస్తిని DHR వారి పనులు నిమిత్తం పై కోర్టు వారు ది. 29-10-2024వ తేదీన ఉ.గం. 10-30 ని.ల లగాయతు కోర్టులో వేలంలో విక్రయించబడును. కావున్ పైన ప్రజలు సదరు వేలంలో పాల్గొని సదరు ఆస్తిని వేలంలో పొందగోరేవారు సదరు కోర్టు వారు (ప్రజలందరికి యిందుమూలముగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

1. DHR వేల్యు Rs. 4,00,000/-
ఆమీనా విలువ Rs. 6,50,000/-

శ్రీ గునిశెట్టి శ్రీనివాసరావు
నరసాపురం DHR అడ్వకేటు, నరసాపురం
ది.11-10-2024 సెల్: 95531 26234

ప్రకటన
మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, తణుకు
F.D.P.No.17/2023 in O.S.No.125/2022

పిటీషన్:
కోనాల బాలాజేష్ రెడ్డి, తండ్రి: కోనాల శ్రీనివాస రెడ్డి, 32 సం॥లు, వ్యాపారం, డో.నెం.1-68, బంచుర గ్రామం, ఇరగవరం మండలం, పంగోజిల్లా.
...వాది /పిటీషనరు

మరియు
1) కుడుపూడి తారక రామారావు, తండ్రి: పల్లయ్య, 42 సం॥లు, వంట్ల వ్యాపారం, డో.నెం.29-61 మరియు కొత్త నెం.23-59, రామాలయం, పెనుగొండ మండలం, పంగోజిల్లా.
2) కుడుపూడి మహేష్బాబు, తండ్రి: పల్లయ్య, 40 సం॥లు, వంట్ల వ్యాపారం, డో.నెం.29-61 మరియు కొత్త నెం.23-59, రామాలయం, పెనుగొండ మండలం, పంగోజిల్లా.
...ప్రతివాదులు /రెస్పాండెంట్లు

వాది, ప్రతివాదులు 1,2 వార్లపై ఓ.ఎస్.నెం. 125/2022గా తనఖా బాకీ కొరకు దావా వేసెను. తదుపరి ఎఫ్.డి.పి.నెం.17/2023గా పైనల్ డిక్రీ కొరకు దరఖాస్తు చేయగా 1,2 ప్రతివాదులు సదరు శ్రీ కోర్టు వారి సమన్సు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా శ్రీ కోర్టు వారి పబ్లికేషన్ ఆర్డరు చేసెను. 1,2 ప్రతివాదులు ఈ ప్రకటన ద్వారా వారి తర్జుమాలు ఫైలింగ్ **ది.17-10-2024వ తేదీలో కోర్టు వారి ఎదుట ఉదయం గం॥10:00 ని॥లకు స్వయంగాగాని లేక వారి ప్లీడరు ద్వారా గాని హాజరు కావలెనెను.** లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీసుకొనే చర్యలకు బాధ్యులు కాగలరు.

బందారు సుబ్బారావు
తణుకు, న్యాయవాది, తణుకు.
ది.20-9-24. సెల్:9381784461

ఇంటింటా వైద్య సిబ్బంది సర్వే

పెనుగొండ : విష జ్వరాలతో బాధపడుతున్న వారి ఇంటింటా వైద్య సిబ్బంది సర్వే ప్రారంభించారు. సిద్ధాంతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపిహెచ్ఇఒ వైద్యాధికారి భోగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే నిర్వహించారు. మండలంలో ములపర్రు చివర పెద్ద గరువు కాలనీలో ప్రధానంగా డెంగీ, మలేరియా జ్వరాల నివారణలో భాగంగా డ్రెయినేజీలు, మురుగునీరు నిల్వ ఉండకుండా ఇంటింటా అవగాహన కల్పించారు.

పేరు మార్పు

దొనాద్రి చిన్న అప్పన్న (కొత్తపేరు) తండ్రి: దొనాద్రి హనుమంతరావు గతంలో నా పేరు దొనాద్రి చిన అప్పన్న (పాతపేరు) డోర్ నెం.13-202, కొత్తూరు రోడ్డు, సాయినగర్, వెంకటాపురం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు నివసించుచున్నాను. ఇప్పుడు నా పేరును దొనాద్రి చిన అప్పన్న (పాతపేరు) నుండి దొనాద్రి చిన్న అప్పన్న (కొత్తపేరు) దొనాద్రి చిన్న అప్పన్నగా మార్చుకున్నాను. ఈ రోజు నుండి అన్ని అధికార లావాదేవీలు కోసం నా కొత్తపేరును ఉపయోగించవలెను.

దొనాద్రి చిన్న అప్పన్న
తండ్రి: దొనాద్రి హనుమంతరావు, డోర్ నెం. 13-202, కొత్తూరు రోడ్డు, సాయినగర్, వెంకటాపురం, ఏలూరు, ఏలూరు జిల్లా, ఏపి.

హైదరాబాద్కు ప్రత్యేక రైలు

నరసాపురం : ప్రయాణికుల రద్దీని పరిగణలోకి తీసుకొని ఆదివారం నరసాపురం నుంచి హైదరాబాద్కు ప్రత్యేక రైలు నడుపుతున్నారు. 07632 నెంబర్తో ఈ రైలు రాత్రి 8 గంటలకు నరసాపురంలో బయలుదేరి ఉదయం 8.30కు హైదరాబాద్ చేరుకుంటుంది.

దస్తావేజులు పోయినవి

మా క్లయింట్ అయిన బలగాని రమేష్ గారు, తండ్రి: వెంకటేశ్వరరావు, 5వ రోడ్డు, తాపీమేస్త్రీ కాలనీ, ఏలూరు, ఏలూరు జిల్లా అను వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం ఏలూరు ఎస్ఆర్ఓ కు చెందిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.10582/2004, ది.25-09-2024 తేదీన మా ఇంటివద్ద నుంచి ఏలూరు వియయవాడ సెంటర్ వద్ద గల జిరాక్స్ షాపుకు జిరాక్స్ తీయించేందుకు వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. సదరు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

పి.డి. ప్రసాద్
అడ్వకేట్
నెహ్రూ కాలనీ, సత్రంపాడు,
ఏలూరు-534006

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 07/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం.
-వాది
అండ్
పితాని దుర్గ అండ్ అనదర్
-ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: పితాని దుర్గ, W/o. శ్రీను, డోర్ నెం. 24-15-13, శంభునిపేట, పాలకొల్లు, పంగోజిల్లా.
D-2: వేముల శ్రీనివాస్, S/o. భాస్కరరావు, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేయుచున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్సు పంపించినప్పటికి అవి అముటు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయవలసి వచ్చినది. **కావున, ది. 15-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, పంగోజిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 31/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం.
-వాది
అండ్
బొర్రా కనక మహాలక్ష్మి అండ్ అనదర్
-ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: బొర్రా కనక మహాలక్ష్మి, W/o. దశరధరావు, డోర్ నెం. 2-95, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.
D-2: పజ్జూరి వీరమణి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 2-96, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేయుచున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్సు పంపించినప్పటికి అవి అముటు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయవలసి వచ్చినది. **కావున, ది. 15-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, పంగోజిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 301/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం.
-వాది
అండ్
కామన రవికుమార్ అండ్ అనదర్
-ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: కామన రవికుమార్, S/o. పెదసూరన్న, డోర్ నెం. 2-97, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.
D-2: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 4-139, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేయుచున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్సు పంపించినప్పటికి అవి అముటు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయవలసి వచ్చినది. **కావున, ది. 15-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, పంగోజిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 11/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం.
-వాది
అండ్
మారిశెట్టి రాజమ్మ అండ్ అనదర్
-ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: మారిశెట్టి రాజమ్మ, W/o. అంజిమూర్తి, డోర్ నెం. 24-15-44, శంభునిపేట, పాలకొల్లు, పంగోజిల్లా.
D-2: వేముల సూర్యనారాయణ, S/o. సంధ్యకిశోర్, డోర్ నెం. 4-109, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేయుచున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్సు పంపించినప్పటికి అవి అముటు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయవలసి వచ్చినది. **కావున, ది. 15-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, పంగోజిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 15/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం.
-వాది
అండ్
ఆరేపల్లి శ్రీరాములు అండ్ అనదర్
-ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: ఆరేపల్లి శ్రీరాములు, S/o. అంజనేయప్రసాద్, డోర్ నెం. 3-114, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.
D-2: బొర్ర సుబ్రహ్మణ్యం, S/o. మార్కండేయులు, డోర్ నెం. 3-75, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేయుచున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్సు పంపించినప్పటికి అవి అముటు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయవలసి వచ్చినది. **కావున, ది. 15-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, పంగోజిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 345/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం.
-వాది
అండ్
మిద్దే వెంకటేశ్వరరావు అండ్ అనదర్
-ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: మిద్దే వెంకటేశ్వరరావు, S/o. గంగయ్య, డోర్ నెం. 3-77, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.
D-2: బొర్ర సుబ్రహ్మణ్యం, S/o. మార్కండేయులు, డోర్ నెం. 4-26, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేయుచున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్సు పంపించినప్పటికి అవి అముటు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయవలసి వచ్చినది. **కావున, ది. 14-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, పంగోజిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 329/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం.
-వాది
అండ్
కట్టా మురళి అండ్ అనదర్
-ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 5-104, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.
D-2: వేముల వరప్రసాద్, S/o. విరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేయుచున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్సు పంపించినప్పటికి అవి అముటు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయవలసి వచ్చినది. **కావున, ది. 15-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, పంగోజిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 35/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం.
-వాది
అండ్
పజ్జూరి వీరమణి అండ్ అనదర్
-ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: పజ్జూరి వీరమణి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 2-19, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.
D-2: వేముల సత్యవతి, W/o. ప్రసాద్, డోర్ నెం. 5-114, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేయుచున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్సు పంపించినప్పటికి అవి అముటు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయవలసి వచ్చినది. **కావున, ది. 15-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, పంగోజిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 317/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం.
-వాది
అండ్
బొర్రా సత్యవతి అండ్ అనదర్
-ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:
D-1: బొర్రా సత్యవతి, W/o. మార్కేలు, డోర్ నెం. 2-137, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.
D-2: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 5-104, 4వ బ్లాక్, గొల్లపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, పంగోజిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేయుచున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్సు పంపించినప్పటికి అవి అముటు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయవలసి వచ్చినది. **కావున, ది. 14-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, పంగోజిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628